క్లుప్తంగా

గృహ సర్వే 90 శాతం పూర్తి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ శోభిక

వలేటివారిపాలెం: గృహ సర్వే 90 శాతం పూర్తి చేయాలని సబ్ కలెక్టర్ శోభిక అధికారులకు సూచించారు. వలేటివారిపాలెం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ రఫీక్ అహ్మద్ అధ్యక్షతన శుక్రవారం అధికారులతో జరిగిన సమావేశంలో సబ్ కలెక్టర్ శోభిక ముఖ్య అతిథిగా మాట్లాడారు. కొండసముద్రం, శామీరపాలెం, పోకూరు, వలేటివారిపాలెం గ్రామ సచివాలయాలకు సంబంధించి జగనన్న సురక్షలో అవసరమైన పత్రాలను సిద్ధం చేయాలని సూచించారు. డీఎల్‌పీఓ పద్మజ, తహసీల్దార్ సుందరమ్మ, కార్యదర్శులు పాల్గొన్నారు.

గాయపడిన వ్యక్తి మృతి

ఉలవపాడు: ఈ నెల 7న జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి శుక్రవారం వైద్యశాలలో చికిత్స పొందుతున్న సమయంలో మృతి చెందాడు. ఉలవపాడుకు చెందిన దార్ల బాలగంగాధర్ 7వ తేదీన జాతీయరహదారిపై ఉలవపాడు–రాజుపాలెం మధ్య గల మామిడికాయల దుకాణాల వద్ద రోడ్డు దాటుతున్న సమయంలో ద్విచక్రవాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఒంగోలులోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.

టిప్పర్‌ను ఢీకొన్న మినీ లారీ

● ఇద్దరికి గాయాలు

గుడ్లూరు: రోడ్డు పక్కన ఆగిఉన్న టిప్పర్‌ను వెనుక నుంచి మినీ లారీ ఢీకొనడంతో మినీలారీ డ్రైవర్‌కు, క్లీనర్‌కు గాయాలయ్యాయి. ఈ సంఘటన మండలంలోని 16వ నెంబర్ జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారు జామున జరిగింది. చీమకుర్తి నుంచి గ్రానైట్ రాళ్ళ లోడుతో కావలి వైపు వెళుతున్న టిప్పర్ శాంతినగర్ వద్దకు వచ్చేసరికి బ్రేక్ సౌండ్ రావడంతో డ్రైవర్ లారీని రోడ్డు పక్కన నిలిపి ఉంచాడు. అదేసమయంలో రాజమండ్రి నుంచి పరుపులతో తిరుపతి వెళుతున్న మినీలారీ అదుపుతప్పి టిప్పర్‌ను వెనుకవైపున ఢీకొట్టింది. మినీలారీ డ్రైవర్ సుబ్రమణ్యం, క్లీనర్‌ను కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు.

కంది విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలి

పామూరు: విత్తన కందులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గంగసాని లక్ష్మి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ హాలులో శుక్రవారం మండలస్థాయి వ్యవసాయ సలహామండలి సమావేశం ఏవో కంచం రాధ అధ్యక్షతన జరిగింది. కె.రమాసుబ్బా రెడ్డి, సీహెచ్.రామయ్య, కె. యోగయ్య, యం.విజయ్‌శేఖర్ పాల్గొన్నారు.

వైభవంగా శాకంబరీ ఉత్సవాలు

పామూరు: శాకంబరీదేవి ఉత్సవాలు మండల కేంద్రమైన పామూరులో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక మహాలక్ష్మి అమ్మవారి మూలవిగ్రహమూర్తిని వివిధ కూరగాయలతో శాకంబరీదేవిగా అలంకరించారు. ఉత్సవాల సందర్భంగా ఆలయ అర్చకులు జొన్నాబొట్ల గురునాథ ప్రసాద్ అమ్మవారి మూలవిగ్రహమూర్తికి పంచామృతాభిషేకం నిర్వహించారు.

ట్రిపుల్ ఐటీకి విద్యార్థినుల ఎంపిక

హనుమంతునిపాడు: మండలంలోని రెండు పాఠశాలల నుంచి 5 మంది విద్యార్థులు ట్రిపుల్ ఐటీకి ఎంపికై నట్లు ఎంఈఓ జి.పెద్దిరాజు తెలిపారు. కస్తూరిబా బాలికల పాఠశాల విద్యార్థిని వేశపోగు ప్రవలిక పదిలో 565 మార్కులు, సీతారాపురం జెడ్పీకి చెందిన కె.జ్యోత్స్న 564 , వై.షాలిని 564, డి. వైష్ణవి 560, ఎస్.అంకిత 559 మార్కులు సాధించి సీట్లు పొందారు.
ఉలవపాడు: స్థానిక ఉన్నత పాఠశాలకు చెందిన దాసరి సిరివర్షిణి ట్రిపుల్ ఐటీకి ఎంపికయినట్లు ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు తెలిపారు. 562 మార్కులు సాధించినట్లు చెప్పారు.

సలహాలు పాటించాలి

సీఎస్‌పురం (పీసీపల్లి): వ్యవసాయాధికారుల సలహాలు పాటించాలని మండల వ్యవసాయాధికారి జి. మధు అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్‌బీకేలో వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యులు మేకల శ్రీనివాసులు, పాలకొల్లు వెంకటేశ్వర రెడ్డి, భువనగిరి వెంకటయ్య, తిరుపతిరెడ్డి, ఎంపీఈఓలున్నారు.

నర్సరీలను రిజిస్ట్రేషన్ చేయించాలి

కనిగిరి రూరల్: నర్సరీలను విధిగా ఉద్యాన శాఖ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కనిగిరి ఉద్యానవన అధికారిని మూడవత్ అంజలి బాయి అన్నారు. శుక్రవారం మండలంలోని తక్కెళ్ల పాడు, మాచవరం, చిన ఇర్లపాడు గ్రామాల్లోని మిర్చి, టమోటా నర్సరీ షెడ్‌లను పరిశీలించారు. ఉద్యాన



సంక్షేమ పథకాలకు అర్హులను గుర్తించి దరఖాస్తు చేయించడం, ఆపద సమయాల్లో అండగా నిలవడం, ఒకటో తేదీ తెల్లవారు జామునే అవ్వాతాతల తలుపుతట్టి పింఛను డబ్బు చేతికందించి వారి ఆశీస్సులు పొందడం.. ఇదీ వలంటీర్ల పని. వాస్తవానికి వలంటీర్లు చేస్తున్నది పనికాదు సమాజసేవ. కేవలం రూ.5 వేల గౌరవ వేతనం తీసుకుంటున్న వలంటీర్లు కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలు సైతం లెక్క చేయకుండా ప్రజలకు అండగా నిలిచి మన్ననలు పొందారు.

కష్టకాలంలో సహాయం చేశాడు:
వెలిగండ్ల: చిట్టిబాబు పద్మాపురం వలంటీర్. తనకు కేటాయించిన 50 ఇళ్లలో ఎవరికీ ఎలాంటి కష్టం వచ్చినా వెంటనే అక్కడికి చేరుకుంటాడు. వారికి కావాల్సిన సహాయం చేస్తాడు. నా పేరు గూడూరి నరసయ్య. కొన్ని ఏళ్ల నుంచి షుగర్ వ్యాధితో బాధపడుతున్నాను. వికలాంగుల పెన్షన్ తీసుకుంటున్నాను. షుగర్ వ్యాధి ఎక్కువ కావడంతో చెన్నై వెళ్లి చికిత్స పొందాను. చెన్నైలో ఆపరేషన్ చేసి ఎడమ కాలు తీసివేశారు. 3 నెలలు పెన్షన్ తీసుకోలేదు. చాలా ఇబ్బంది పడ్డాను. ఆ సమయంలో అనుకోకుండా మా వలంటీర్ చిట్టిబాబు పద్మాపురం నుంచి చెన్నై వచ్చాడు. వికలాంగుల పెన్షన్ మూడు నెలలకు రూ. 6750 నగదు అందచేశాడు.

గూడూరి నరసయ్య, వికలాంగుడు, పద్మాపురం



గూడూరి నరసయ్యకు పెన్షన్ ఇస్తున్న వలంటీర్ చిట్టిబాబు

దివ్యాంగుడికి ట్రై సైకిల్ అందజేత

టంగుటూరు: మండలంలోని పొందూరు గ్రామ పంచాయతీ పొదవారిపాలేనికి చెందిన దివ్యాంగుడు నాగినేని వెంకటేశ్వర్లుకు ప్రభుత్వం మంజూరు చేసిన ట్రై సైకిల్‌ను శుక్రవారం వైఎస్సార్ సీపీ నాయకులు అందజేశారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గ్రామ నాయకుడు ఏలూరి వంశీ ద్వారా విషయం తెలుసుకున్న వైఎస్సార్ సీపీ కొండపి నియోజవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు జిల్లా అధికారులతో మాట్లాడి ట్రై సైకిల్ మంజూరు చేయించారు. కార్యక్రమంలో మన్నం వెంకయ్య, పిడుగురాళ్ల స్వాములు, గ్రామ కన్వీనర్ రారండ్ల వెంకట నారాయణ, భీమవరపు అంకయ్య, మోంద్రు హనుమంతరావు, ముప్పరాజు వెంకట్రావు, పట్టాల సురేషు, వేజండ్ల ప్రసాద్, సుబ్బారావు, కంకణాల శ్రీను, పొద నారాయణ, కరుణ హనుమారెడ్డి, మద్దినేని శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



దివ్యాంగుడికి ట్రై సైకిల్ అందిస్తున్న నాయకులు

సీఎం వైఎస్ జగన్ పాలన దేశానికే ఆదర్శం



కారుమంచిలో జగనన్న సురక్ష సర్టిఫికెట్లు అందిస్తున్న వరికూటి అశోక్‌బాబు



సింగరాయకొండ: సర్టిఫికెట్లు అందజేస్తున్న జంకె, వరికూటి



పీసీపల్లి: ధ్రువపత్రాలతో అభ్యర్థులు

వెలిగండ్ల: పాలనలో సమూల మార్పులు తీసుకొన్నిన సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందని జెడ్పీటీసీ సభ్యులు గుంటక తిరుపతిరెడ్డి, కనిగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ వైఎం సరితారెడ్డి అన్నారు. హుస్సేన్‌పురం సచివాలయంలో జగనన్న సురక్ష పథకం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. తహసీల్దార్ చిలకల నాగార్జునరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు డి. జనార్దన్ రెడ్డి, సర్పంచ్‌లు దద్దాల మంజు భార్గవి, చిలకల కోటేశ్వరమ్మ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, హనుమంతునిపాడు జెడ్పీటీసీ సభ్యులు దద్దాల నారాయణ, వెలిగండ్ల ఎంపీటీసీ సభ్యులు చిలకల వెంకటేశ్వరరెడ్డి, వై. నాగూర్‌యాదవ్, టి. దేవసహాయం, యెలికె నారాయణ, ఉండేల వెంకటరెడ్డి, చిలకల నారాయణరెడ్డి, యెలికె రమణయ్య, తమ్మినేని శివరామయ్య, కె. వెంకట్రామయ్య పాల్గొన్నారు.

పామూరు: జగనన్న సురక్ష పథకం ద్వారా పాలన సరళతరమైందని ఎంపీపీ గంగసాని లక్ష్మి, తహసీల్దార్ ఆవుల సురేష్, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, ఎంపీడీవో ఊట్ల శ్రీనివాసులు అన్నారు. పామూరు ఒకటో సచివాలయం, బలిజపాలెం సచివాలయాల పరిధిలో శుక్రవారం సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, ఈవోఆర్డీ వి.బ్రహ్మానందరెడ్డి, సర్పంచ్ రాగమ్మ, యాదాల సాయికిరణ్, చాంద్‌బాషా, ఇర్రి క్రిష్టారెడ్డి, ఓగూరి ఏడుకొండలు, గుర్రం వెంకటేశ్వర్లు, నాయబ్ రసూల్, గోవిందయ్య, నాయబ్‌రసూల్, ఖాదర్‌బాషా, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీలు గోవిందమ్మ, పాలేటి ప్రేం, రాఘవేంద్ర పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, తహసీల్దార్ ఎస్. హరిబాబు, ఎంపీడీఓ జీవీ క్రిష్టారావు శుక్రవారం నందనవనం, హనుమంతాపురంలో సర్టిఫికెట్ల పంపిణీలో పాల్గొన్నారు. సర్పంచ్ సానికొమ్ము మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన ఎంపీడీఓ, నందనవనంలో కృ పారావు అధ్యక్షతన తహసీల్దార్ ఎస్.హరిబాబు మాట్లాడారు. సచివాలయాల మండల కన్వీనర్ మద్ది తిరుపతయ్య, ఎంపీటీసీలు ఎస్. నారాయణస్వామి, ఎంపీటీసీ తానిగుండాల తిరుపతరెడ్డి, పంచాయతీ విస్తరణ అధికారి షేక్ షరీఫ్, కార్యదర్శులు రమణయ్య, డేవిడ్, వీఆర్వోలు సుబ్బయ్య, వెంకటస్వామి, మాజీ సర్పంచ్ ఆకుమల్ల నాగబ్రహ్మాచారి, కేతిబోయిన వెంకటకాశయ్య, ముసలయ్య పాల్గొన్నారు.

వెలిగండ్ల: ఎంపీడీఓ టి. సుకుమార్, ఎంపీడీఓ టి. సుకుమార్ మాట్లాడుతూ మొగళ్లూరులో మాట్లాడారు. జెడ్పీటీసీ సభ్యులు గుంటక తిరుపతిరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు వై. నాగూర్ యాదవ్, టి. దేవసహాయం చేతుల మీదుగా సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. సర్పంచ్ ఎం. లక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు స్వప్న, మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కాకార్ల వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, ఆవుల నారాయణరెడ్డి, ఎం. కోటేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు పెదపవనిలో జగనన్న సురక్ష

లింగసముద్రం: జగనన్న సురక్ష కార్యక్రమం మండలంలోని పెదపవని సచివాలయం-1 పరిధిలో శనివారం నిర్వహిస్తామని ఎంపీడీఓ శేషుబాబు శుక్రవారం తెలిపారు. వివిధ రకాల సర్టిఫికెట్లు అందిస్తామన్నారు.

నేడు జగనన్న సురక్ష గ్రామ సభలు

గుడ్లూరు: మండలంలోని దారకానిపాడు, పరకొండపాడు గ్రామాల్లో గ్రామసభలు జరుగుతాయని ఎంపీడీఓ చంద్రసేన్ శుక్రవారం తెలిపారు. పరకొండపాడులో ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి హాజరవుతారన్నారు.

వలేటివారిపాలెం: మండలంలోని పోలినేనిపాలెంలో జగనన్న సురక్ష కార్యాక్రమం శనివారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ షేక్ రఫీక్‌అహ్మద్ తెలిపారు. పోలినేని పాలెంలో గ్రామ సురక్ష సభ ఎంపీడీఓ రఫీక్ అహ్మద్‌లో ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు జరగనున్నట్లు తెలియజేశారు.

ఉలవపాడు: మండల పరిధిలోని కరేడు 1 సచివాలయ పరిధిలో శనివారం జగనన్న సురక్ష గ్రామ సభ నిర్వహిస్తామని ఎంపీడీఓ చెంచమ్మ తెలిపారు. ఎమ్మెల్యే మానుగుంట మహీధరరెడ్డి హాజరు అవుతారన్నారు.

సీఎస్‌పురం (పీసీపల్లి): సీఎస్‌పురం-1,2 సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ ఈశ్వరమ్మ, ఎమ్మార్వో నాగూల్ మీరా, జెడ్పీటీసీ మేకల శ్రీను, బైరెడ్డి తిరుపతిరెడ్డి, సచివాలయాల కన్వీనర్, మాజీ నారాయణస్వామి, దేవస్థాన చైర్మన్ జైరెడ్డి, చిన తిరుపతయ్య, వలంటీర్లు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, చిన అలవలపాడు, ఎన్. గొల్లపల్లి పంచాయతీల్లో శుక్రవారం ధ్రువీకరణ పత్రాల పంపిణీ జరిగింది. ఎంపీడీ జీవీబీ మల్లికార్జునరావు, తహసీల్దార్ యు. పుల్లారావు, ఈఓ ఆర్‌డీ అన్నమ్మ, ఏఓ ఫ్రాన్సిస్ బాబు, సర్పంచ్ నాగార్జున రెడ్డి, కార్యదర్శులు ఆఫీదా బేగం, భూ లక్ష్మి, వీఆర్వో సుబ్బారెడ్డి, సేవాదళ్ అధ్యక్షుడు శ్రీహరిరెడ్డి, రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

పీసీపల్లి: వ్యవసాయ శాఖ జేడీ శ్రీనివాసులు ధ్రువపత్రాలందజేశారు. కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసులరెడ్డి, మండల సచివాలయాల అధ్యక్షులు శీలం సుదర్శనం, ఎంపీపీ అత్యాల జపన్య, ఎంఏబీ చైర్మన్ యేరువ నరసింహం, యూత్ అధ్యక్షులు మేకల మాల్యాద్రి, ఉండేల వెంగల్ రెడ్డి, పరిమి వెంకట్రావ్, బత్తుల అంజయ్య, సర్పంచ్ తాళ్లూరి మరియమ్మ, ఎంపీటీసీ సభ్యులు గుంటగాని స్వప్న కుమారి భాస్కర్, భూమిరెడ్డి కొండారెడ్డి, పులి వెంకటేశ్వర్లు, డబ్బుగొట్టు మహేష్ నాగ్, బాలసాని మోహన్, నడికొట్టు వెంకటరెడ్డి, బొమ్ము దత్తాత్రేయ రెడ్డి, కరణం మహాలక్ష్మయ్య, సాంబయ్య ఉన్నారు.

అనకర్లపూడి (కొండపి): తహసీల్దార్ టి. నరసింగరావు అనకర్లపూడిలో సర్టిఫికెట్లు అందించారు. గొట్టిపాటి మురళి, వేముల వెంకట ప్రసాదు, సర్పంచ్ వేముల ధనలక్ష్మి, ఎంపీడీఓ యంవీ రమణమూర్తి పాల్గొన్నారు.

జగనన్న పాలన దేశానికే ఆదర్శం

టంగుటూరు: జగనన్న పాలన దేశానికే ఆదర్శని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు అన్నారు. కారుమంచిలో శుక్రవారం జగనన్న సురక్షలో మాట్లాడారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నారదముని, తహసీల్దార్ సంజీవరావు, ఈఓఆర్డీ నర్రా జగదీష్, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు, మండల జేసీఎస్ కన్వీనర్ చింతపల్లి హరిబాబు, సర్పంచ్ మన్నం శ్రీనివాసు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మల్లవరపు రాఘవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పేదల కష్టాలు తీర్చడమే జగన్ లక్ష్యం

సింగరాయకొండ: పేద ప్రజల కష్టాలు తీర్చే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి అన్నారు. పాకల గ్రామ సచివాలయం-2 లో శుక్రవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేసిన ఘనత జగనన్నదేనని కొనియాడారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబుతో కలిసి సర్టిఫికెట్లు అందజేశారు. ఎంపీడీఓ షేక్ జమీఉల్లా, తహసీల్దార్ సి.హెచ్ ఉష, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, ఎంపీటీసీలు గోళ్ల మూడి అశోక్‌రెడ్డి, ఏపూరి శ్రీనివాసులు, కొండూరి అంకయ్య, సర్పంచ్ బల్లెల ప్రభాకరరెడ్డి, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, మండల జేసీఎస్ కన్వీనర్ తన్నీరు సుబ్బారావు, జి. శ్రీహరిరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ తన్నీరు వెంకటేశ్వర్లు, ఇఓఆర్‌డీ సుధాకర్ పాల్గొన్నారు.

జరుగుమల్లి (సింగరాయకొండ): మండల కేంద్రంలో శుక్రవారం వరికూటి సర్టిఫికెట్లు అందజేశారు. ఎంపీపీ బెల్లం నిర్మల సత్యన్నారాయణ, ఒంగోలు డీఎల్‌పీఓ పద్మ, ఎంపీడీఓ జలజాక్షి, తహసీల్దార్ ఎస్. ఉషారాణి, సర్పంచ్ కె. పున్నారావు, ఉప సర్పంచ్ దుంపా అనిల్‌కుమార్‌రెడ్డి, బత్తిన మనోహర్, జేసీఎస్ కన్వీనర్ తాటికొండ రామచంద్రరావు, మారెడ్డి జయరామిరెడ్డి పాల్గొన్నారు.

పొన్నలూరు: జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు సర్టిఫికెట్లను అందజేశారు. ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, ఎంపీడీఓ కల్పన, గొల్లపూడి రవణయ్య, గడ్డం ప్రసాద్, మెండా శ్రీరాములు, గొడపేరు విజయ్, బోడా మల్లికార్జున, ముప్పారాజు చెంచయ్య, సర్పంచ్ గుత్తి శారమ్మ, వెన్నపూస శ్రీనివాసులరెడ్డి, గుత్తి భాస్కర్, వెన్నపూస రమేష్‌రెడ్డి, ఎదురు రాజారెడ్డి, డీలర్ చినగురవయ్య పాల్గొన్నారు.



పొన్నలూరులో సర్టిఫికెట్ అందజేస్తున్న జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు



అనకర్లపూడిలో లబ్ధిదారులకు అందిస్తున్న తహసీల్దార్ సింగారావు



నందనవనంలో పత్రాలు అందజేస్తున్న గాయం బలరామిరెడ్డి, తహసీల్దార్ హరిబాబు



కనిగిరి రూరల్: పత్రాలను అందిస్తున్న జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి



మొగళ్లూరులో పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ గుంటక, నాగూర్



హుస్సేన్‌పురంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు గుంటక తిరుపతిరెడ్డి



సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న కనిగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ సరితారెడ్డి



పామూరులో సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ లక్ష్మి, తహసీల్దార్ సురేష్

మెరుగైన పాలన లక్ష్యం



బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

పామూరు: క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించి మెరుగైన పాలన అందించేందుకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. మండలంలోని బొట్లగూడూరు గ్రామసచివాలయ పరిధిలోని రంగస్వామిపాకల, అపమాంబాపురం, కొత్తపల్లె, బొంపెద్దుపాడు, రఘునాథపురం గ్రామాల్లో శుక్రవారం గడప గడపకూ మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చెందిన కొందరు ఇంటింటికి కొలాయి నీరు పూర్తిచేసి ఇవ్వాలని కోరగా ఇస్తామని చెప్పారు. సచివాలయానికి రూ.20 లక్షల నిధులు మంజూరవుతాయని ఆనిధులతో నీటి వసతి, సీసీరోడ్ల నిర్మాణం చేపట్టి పూర్తిచేసి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. బొట్లగూడూరు సచివాలయ పరిధిలోని రంగస్వామి పాకల, అపమాంబాపురం, కొత్తపల్లె, బొంపెద్దుపాడు, రఘునాథపురం గ్రామాల్లో విశేష స్పందన లభించింది. ఎంపీపీ గంగసాని లక్ష్మి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, కోఆప్షన్ షేక్.నాయబ్ రసూల్, ఎంపీటీసీ పోలినేని శ్రీనివాసులు, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, సచివాలయ మండల కన్వీనర్ ఖాదర్‌బాషా, కొల్లూరి రవికిరణ్‌శర్మ, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, గాజులపల్లి వెంకటేశ్వరెడ్డి, శ్రీరాం శ్రీను, గోవిందయ్య, చప్పిడి అజయ్, పి.శ్రీను పాల్గొన్నారు.

హైస్కూల్ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

మర్రిపూడి: మండలంలోని కాకర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 17 మంది విద్యార్థులకు ఒంగోలు సెంట్రల్ రోటరీక్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం సైకిళ్లు పంపిణీ చేశారు. కొప్పోలుల శ్రీహరి సైకిళ్లు పంపిణీ చేసినట్లు హెచ్ఎం ఎల్.సలోమి తెలిపారు. రోటరీ క్లబ్ సెంట్రల్ అసిస్టెంట్ గవర్నర్ బండారు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సీహెచ్ కిషోర్‌కుమార్, కె.గోపాలకృష్ణ, మురళీకృష్ణ, బి.కృష్ణారెడ్డి, ఎస్. కృష్ణారెడ్డి, ముసలయ్య పాల్గొన్నారు.

పాఠశాలల్లో డ్రాపౌట్స్ ఉండకూడదు

సింగరాయకొండ: ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఒక్క డ్రాపౌట్ కూడా లేకుండా ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ బి.శివన్నారాయణ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జంట గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో సిస్టం డ్రాపౌట్స్, స్కూల్ డ్రాపౌట్స్‌ను శుక్రవారం పరిశీలించారు. సిస్టం డ్రాపౌట్స్ సంఖ్య భారీగా ఉండటంతో గ్రామ వలంటీర్లు, సీఆర్పీలు, గ్రామ సచివాలయ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు సర్వే నిర్వహించి వాస్తవ నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఎంఈఓ-2 ఆవుల శ్రీనివాసరావు, సీఆర్పీలు పాల్గొన్నారు.

910 పొగాకు బేళ్లు కొనుగోలు

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రానికి శుక్రవారం కారుమంచి గ్రామానికి చెందిన రైతులు 954 బేళ్లు తీసుకురాగా 910 కొనుగోలయ్యాయి. గరిష్ట ధర రూ.245, కనిష్ట ధర రూ.160, సరాసరి ధర రూ.228.43 పలికిందని వేలం నిర్వహనాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

ఈ క్రాప్‌లో పంటలు నమోదు చేయించుకోవాలి

కొండపి: మండలంలోని రైతులు తాము సాగు చేసిన పంటలను ఈ క్రాప్‌లో నమోదు చేయించుకోవాలని వ్యవసాయాధికారి డి.విజయ్‌కుమార్ సూచించారు. పంట నమోదు చేయించుకుంటేనే రాయితీలు వర్తిస్తాయని తెలిపారు. పంట నమోదు కోసం ఆర్బీకేల్లో సంప్రదించాలని సూచించారు.

నేడు చింతలపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం

జరుగుమల్లి(సింగరాయకొండ): జరుగుమల్లి మండలం చింతలపాలెంలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు ముఖ్య అతిథిగా పాల్గొంటారని, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ శ్రేణులు హాజరు కావాలని కోరారు.

అవకతవకలకు పాల్పడితే చర్యలు

కనిగిరి రూరల్: రేషన్ పంపిణీలో అక్రమాలకు, అవకతవలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలో పంపిణీ శుక్రవారం పరిశీలించారు. కౌన్సిలర్లు దేవరాజ్, పులి శ్రీనివాసులరెడ్డి, కేతన బోయిన పెద్దన్న పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని అన్ని వార్డులను దశలవారీగా అభివృద్ధి చేస్తామని మున్సిపల్ చైర్మన్ గఫార్ అన్నారు. దెబ్బతిన్న సీసీ రోడ్లను గుర్తించి, కొత్త సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు నిర్మిస్తామని తెలిపారు.



రేషన్ పంపిణీ పరిశీలిస్తున్న చైర్మన్ అబ్దుల్ గఫార్

ఇ- క్రాప్ చేయించుకోండి

కందుకూరు రూరల్: రైతు భరోసా కేంద్రాల్లో వీఏఏ ద్వారా ఇ-క్రాప్ బుకింగ్ తప్పక చేయించుకోవాలని ఏఓ వి.రాము సూచించారు. ప్రకృతి వ్యవసాయ ఎస్‌డీఏ వి.సునీత, ఇంటూరి మాధవరావు, ముప్పా ప్రసాద్, మాలకొండయ్య పాల్గొన్నారు.
పీసీపల్లి: రైతులు ఈకేవైసీ చేయించుకోవాలని డీఏఓ ఎస్ శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం స్థానిక ఆర్‌బీకే వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. గోపవరపు బొర్రారెడ్డి, ఎంపీపీ అత్యాల జపన్య, పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం ఓకే రెడ్డి, యేరువ నరసింహం, ఉండేల వెంగళరెడ్డి, సర్పంచ్ తాళ్లూరి మరియమ్మ, గుంటగాని స్వప్న కుమారి, భూమి రెడ్డి కొండారెడ్డి బత్తుల అంజయ్య, మహేష్ నాగ్, బాలసాని మోహన్, పాల్గొన్నారు.

యలమందారెడ్డి శతజయంతి రేపు

కందుకూరు: మాజీ పార్లమెంట్ సభ్యుడు, కమ్యూనిస్టు ఉద్యమ జాతీయ నేత గుజ్జల యలమందారెడ్డి శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సీపీఐ కందుకూరు నియోజకవర్గ కౌన్సిల్ తీర్మానించింది. కౌన్సిల్ సమావేశం పి. బాలకోటయ్య అధ్యక్షతన శుక్రవారం స్థానిక కార్యాలయంలో జరిగింది. పి. మాలకొండయ్య కనిగిరి తాలూకా నేరేడుపల్లిలో జన్మించిన యలమందారెడ్డి విశాఖ హుక్కు ఆంధ్రుల హక్కు ఉద్యమం నేపథ్యంలో పాల్గొన్నారన్నారు.. నెల్లూరు జిల్లా శిక్షణ తరగతులు ఆత్మకూరు లోని సోమశిల దగ్గర జరుగుతాయని కార్యదర్శి బి. సురేష్‌బాబు తెలిపారు.